

మరోసారి మన మోదీ సర్కార్







నేను పోరాటాల బిడ్డను... అభివృద్ధి సాధకుడిని...

ప్రజా హితమే.. నా అభిమతం

నేనెప్పుడు మీ ప్రజా సేవకుడిని. మీ మేలు కోరే మీ సంజయుడిని...జనం మెచ్చే నేతగా ఉండటమే నాకు ఇష్టం. అందుకే కరీంనగర్ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాను. మీరు ఓటు వేసి ఎంపీగా గెలిపించింది మొదలు ఇప్పటి వరకు కంటి మీద కునుకు లేకుండా కష్టపడుతున్నాను. రాష్ట్రంలో రామరాజ్యం తేవాలని రాష్ట్రమంతా తిరిగిన. నేనెక్కడ ఉన్నా కరీంనగర్ అభివృద్ధి కోసమే తపన చూపించాను. ఓవైపు ఎంపీగా మరోవైపు రాష్ట్ర అధ్యక్షుడిగా.. ఇటీవల జాతీయ ప్రధాన కార్యదర్శిగా నావంతు కర్తవ్య దీక్షను సక్రమంగా నిర్వర్తిస్తున్నాను. ప్రజల కోసం పాదయాత్ర చేసిన.. అన్ని వర్గాలకు అండగా నిలబడిన.. గత ప్రభుత్వాలను గడగడలాడించిన.. ప్రజలే నా ఎజెండాగా పలు సమస్యల్ని నా పోరాటంతో సాధించిన.

కరీంనగర్ సమగ్ర అభివృద్ధే నా ఎజెండా...

నన్ను ఓటేసి గెలిపించిన నా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేసిన. కేంద్ర మంత్రులను కలిసి కీలక ప్రాజెక్టులను తీసుకొచ్చిన. • కరోనా ఇబ్బందితో రెండేళ్లు పోనూ మిగతా మూడేళ్లలో అన్నిరకాల అభివృద్ధి కోసం12వేలకోట్లకుపైగా నిధులను మన ప్రాంతానికి సాధించుకొచ్చిన. • విద్యకు ప్రాధాన్యతనిచ్చేందుకు శాతవాహన యూనివర్సిటీకి12బీ హోదాను అందించిన. ఎస్.ఆర్.ఆర్. కళాశాలకు అటానమస్ హోదాను కల్పించిన. • జాతీయ రహదారుల రూపురేఖలు మార్చిన. కరీంనగర్- వరంగల్, ఎల్కతుర్తి-సిద్దిపేట మార్గాలను 4 వరుసల విస్తరణకు రూ.5వేల కోట్లకు పైగా నిధులు తెచ్చిన. • పల్లెదారుల రూపురేఖలు మార్చేందుకు సీఆర్ఐఎఫ్, ప్రధానమంత్రి సడక్ యోజన పథకాల ద్వారా దాదాపుగా రూ.2వేల కోట్ల నిధులు అందించిన. • యువత నైపుణ్యం కోసం కరీంనగర్‌లో సెంట్రల్ టూల్ డిజైన్ సెంటర్ మంజూరీ చేయించిన. • విద్యతోపాటు క్రీడా వికాసం అందాలని సైనిక్ స్కూల్‌కు కృషి చేసిన. • పార్లమెంట్ పరిధిలో అటల్ టింకరింగ్ యోజన ద్వారా విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల కోసం అవసరమైన నిధులను ఎంపిక చేసిన పాఠశాలకు అందించిన. • ఎంపీ నిధుల నుంచి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత నిచ్చిన. కుల సంఘాలకు నీడనిచ్చే వందలాది భవనాలకు నిధులను సమకూర్చిన. • కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.27 కోట్లు, ఆర్వోబీ నిర్మాణానికి రూ.156 కోట్లు తెచ్చి పనులు ప్రారంభించిన. • మనోహరాబాద్-కొత్తపల్లి మార్గానికి ప్రతిఏడాది బడ్జెట్‌లో నిధులు వచ్చేవిధంగా కృషి చేసిన. • బల్లార్షా-ఖాజీపేట మార్గంలో మూడోలైన్ ఏర్పాటుకు కృషి చేసి పనులు అయ్యేవిధంగా చూసిన.

దేశ భద్రతకు, దేశ ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి సంబంధించిన ఎన్నికలివి. ఓటేసే ముందు ఒక్కక్షణం ఆలోచించండి. ప్రలోభాలకు లొంగకండి. దేశానికి రక్షణగా ఉండేవారికి మద్దతివ్వండి. ధర్మాన్ని గెలిపించండి. మీరు ఓటేసి గెలిపిస్తే కేంద్రం నుండి అత్యధికంగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధిలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా. మీకు సేవ చేసే అదృష్టాన్ని, అవకాశాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నా...



ఒక్క క్షణం ఆలోచించండి...!

నేను గడీల వారసుడిని కాదు... గరీబోల్ల బిడ్డను..

పేదల సంక్షేమం, మన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషిచేస్తున్న...
అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని నిరంతరం శ్రమిస్తున్న...
మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అమూల్యమైన ఓటును కోరుతున్న...

భారత్ మాతాకీ జై

కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా
భారతీయ జనతా పార్టీ అభ్యర్థి
శ్రీ బండి సంజయ్ కుమార్
గారిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దాం

కమలం పువ్వు గుర్తుకే మన ఓటు

పోలింగ్ తేది : 13 మే, 2024 ఉ॥ 7 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు